

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజల సమస్యలు, సూచనలు తెలుసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజలతో ప్రత్యక్ష అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



మంగళవారం 28.07.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 97 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# సంస్కరణలు పూర్తి... ఫలితాలే గీటురాయి



- విద్యార్థుల ప్రతిభే ప్రభుత్వ విజయానికి కొలమానం: లోకేష్
- విద్యార్థుల ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- లెర్నింగ్ అవుట్‌కమ్స్‌పై దృష్టి పెట్టాలని సూచన

**పునాదిపాడు (జర్నలిస్ట్ ఫైల్):** విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై మంత్రి ఆరా తీశారు. ముందుగా పాఠశాలలోని పదో తరగతి 'ఏ' సెక్షన్ విద్యార్థులతో మంత్రి సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మీ సీనియర్స్ కంటే మీరు బాగా చదవాలి. గతేడాది పదో తరగతిలో 67శాతం మంది విద్యార్థులు మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర సరాసరి కంటే ఇది 11 శాతం తక్కువ. మీకు మార్కులు రాకపోతే సీఎం చంద్రబాబునాయుడు గారు నా మార్కులు తగ్గిస్తారు. కాబట్టి మీరంతా బాగా చదవాలని వారిని ఉత్సాహపరిచారు.

**మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమే:** విద్యార్థులకు పదో తరగతి చాలా ముఖ్యం. పది, ఇంటర్మీడియట్ చదివే సమయంలో నా జీవితంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఇప్పుడు మంచి మార్కులు వస్తేనే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ అందజేత, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి ఆరా తీశారు. బాగుందని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి ఫైన్ రైస్ ను వినియోగిస్తున్నామని చెప్పారు. రాగి జావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం అని మంత్రి సరదాగా ప్రశ్నించగా.... అధికశాతం మంది విద్యార్థులు చిక్కీ ఇష్టమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రభుత్వం కృషిచేస్తోందని, అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని, మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమేనని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. చదువుకున్నది జీవితంలో ఎంతవరకు ఉపయోగపడుతున్నదన్నది ముఖ్యం, లోకజ్ఞానం కూడా అవసరమేనని పేర్కొన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

**అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసంతృప్తి:** గతేడాది కంటే ఈ ఏడాది 19 మంది విద్యార్థులు పాఠశాలలో కొత్తగా ప్రవేశాలు పొందారు. ఇందుకు పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. మౌలిక సౌకర్యాల్లో పాఠశాల 2.76 రేటింగ్ సాధించింది. అయితే పాఠశాలలోని విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అద్భుతమైన మౌలిక సౌకర్యాలు, మంచి ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ లెర్నింగ్ అవుట్ కమ్స్, సమ్మెటివ్, ఫార్మెటివ్ అసెస్ మెంట్స్ లో స్కూల్ వెనుకబడి ఉంది. లెర్నింగ్ అవుట్ కమ్స్ లో 0.9శాతం రేటింగ్ సాధించింది.

మిగతా 2లో...



## డీఎస్సీపై చర్చకు సిద్ధం

జగన్‌కు లోకేష్ సవాల్.. కుంభకోణాలపైనా చర్చిద్దామన్న పిలుపు

2లో



## ఆగస్టు 1 నుంచి చౌక బియ్యం

- 130 రైతుబజార్లు, 500 రైస్‌మిల్లుల్లో ప్రత్యేక కౌంటర్లు
- బీపీటీ సూపర్ ఫైన్ కిలో రూ.52.. గ్రేడ్-1 పచ్చి బియ్యం రూ.50
- ధరల నియంత్రణతో సామాన్యులకు ఊరట: పవన్ కల్యాణ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం విక్రయాలు చేపట్టాలన్న నిర్ణయం సామాన్య ప్రజలకు ఊరటనిచ్చేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం స్వాగతించదగినదని అన్నారు.

మిగతా 2లో...

## హంద్రీనీవాతో కుప్పానికి జలకళ



- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి
- టూరిజం, పరిశ్రమలతో వేలాది ఉద్యోగాల లక్ష్యం
- హంద్రీనీవాతో దశాబ్దాల నీటి కల సాకారం: భువనేశ్వరి

**కుప్పం (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, ప్రజలకు సంక్షేమం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హంద్రీనీవాతో కుప్పం ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేసి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు రామకుప్పం మండలంలో పలు తాండల్లో పర్యటించిన నారా భువనేశ్వరి మహిళలతో సమావేశమయ్యారు.

**కుప్పంలో టూరిజం అభివృద్ధికి చర్యలు :** ముందుగా రామకుప్పం మండలం నారాయణపురం తాండ, ననియాల తాండ మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజం గెలవాలి యాత్ర సమయంలో కుప్పం ప్రజలు నాపై చూపించిన అభిమానాన్ని జీవితంలో మర్చిపోలేను. సీఎం చంద్రబాబును 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజలకు మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. బాధ్యత కలిగిన ఒక కార్యకర్తగా నేను ఇక్కడికి వచ్చాను. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బిజీగా ఉండటంతో కుప్పం ప్రజల బాగోగులు తెలుసుకోవడానికి వచ్చాను.

మిగతా 2లో...

## భోగాపురంతో ఉత్తరాంధ్రకు కొత్త దిశ

- ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం
- రూ.4,727 కోట్లతో అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయం
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా ఏఎస్ఆర్ ఎయిర్‌పోర్టు



2019 ఫిబ్రవరి 14న భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన.

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఉత్తరాంధ్ర ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపునివ్వనున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధమైంది. విజయనగరం జిల్లా భోగాపురంలో రూ.4,727 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకమని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కేవలం 31 నెలల్లో నిర్మాణం పూర్తి కావడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకతగా నిలిచింది. మొత్తం 2,703 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్టులో 2,203 ఎకరాల్లో విమానాశ్రయం, 500 ఎకరాల్లో ఏవియేషన్ హబ్, 136 ఎకరాల్లో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు చేస్తున్నారు. 3,800 మీటర్ల పొడవైన రన్‌వేతో బోయింగ్-777, బోయింగ్-787, ఎయిర్‌బస్ A330, ఖా340 వంటి భారీ విమానాల రాకపోకలకు అనువుగా నిర్మించారు. తొలి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించే సామర్థ్యంతో రూపొందించిన ఈ విమానాశ్రయాన్ని భవిష్యత్‌లో నాలుగు కోట్ల మంది

మిగతా 2లో...

## భోగాపురం వేడుకలకు సర్వం సిద్ధం

- సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్‌లో కీలక ఆదేశాలు
- విద్యార్థుల పోటీలు.. డ్రోన్ షో..
- 13 వేల మందితో థింసా నృత్యం

2లో

## పీహెచ్‌సీలకు ఫలితాలే కొలమానం



- 21 సూచికలతో కొత్త ర్యాంకింగ్ విధానం..
- సేవల సంఖ్యకు బదులు ఫలితాల ఆధారంగా గ్రేడింగ్

**వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీలు) పనితీరు మదింపు విధానంలో కూటమి ప్రభుత్వం సమూల మార్పులు చేపట్టింది. ఇప్పటివరకు రోగుల సంఖ్య, పరీక్షలు, ప్రసవాలు వంటి సేవల పరిమాణాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకునే విధానానికి స్వస్తి పలికి, ఇకపై ప్రజల ఆరోగ్య ఫలితాల ఆధారంగా ర్యాంకులు కేటాయించాలని నిర్ణయించింది. మాతా-శిశు ఆరోగ్యం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, ప్రజల సంతృప్తి వంటి మొత్తం 21 కీలక పనితీరు సూచికల ఆధారంగా పీహెచ్‌సీలకు గ్రేడింగ్ చేయనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఐదు సూచికల విధానం సేవల సంఖ్యను మాత్రమే ప్రతిబింబిస్తోందని, ఆరోగ్య ఫలితాలను అంచనా వేయడంలో అది సరిపోవడం లేదని అధికారులు నిర్వహించిన పునస్సమీక్షలో తేలింది. ఈ నేపథ్యంలో 'సంజీవని', 'మాతృత్వ', 'క్షేమ' కార్యక్రమాలతో అనుసంధానిస్తూ కొత్త ర్యాంకింగ్ విధానాన్ని రూపొందించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల నాణ్యతను పెంచడం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలు అందించడం,

మిగతా 2లో...

## విజయ్ ప్రభుత్వానికి హైకోర్టు షాక్




- కరూర్ తొక్కిసలాట బాధితుల ఉద్యోగాల జీవో రద్దు
- ప్రభుత్వ ఉద్యోగాలు నిబంధనల ప్రకారమే ఇవ్వాలన్న మద్రాస్ హైకోర్టు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళనాడు టీవీకే ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కరూర్ పొలిటికల్ ర్యాలీ తొక్కిసలాట దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ.. తమిళనాడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ధర్మాసనం రద్దు చేసింది. అయితే, కరూర్ ఘటన బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఇవాళ విచారించిన కోర్టు సీఎం విజయ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చెల్లదని తీర్పునిచ్చింది. ప్రమాదాలు, తొక్కిసలాటలు జరిగినప్పుడు ఆర్థిక సాయం, పరిహారం అందించవచ్చని, కానీ నిబంధనలకు విరుద్ధంగా నేరుగా ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించడం సరైన విధానం కాదని కోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ ఉద్యోగాలను స్టేట్ సర్వీస్ కమిషన్ ద్వారా కేవలం అర్హతలు ఉన్నవారికి మాత్రమే ఇవ్వాలని స్పష్టం చేస్తూ, బాధితులకు ఇచ్చిన నియామక ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్లుగా ఆదేశాలు జారీ చేసింది.

## ఎల్‌నినోకు ముందస్తు సన్నద్ధత

- ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు.. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని,

మిగతా 2లో...

# సంస్కరణలు పూర్తి... ఫలితాలే గీటురాయి



(మొదటి పేజీ తరువాయి)

పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉన్న పాఠశాల అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉందని, లెర్నింగ్ అవుట్ కమ్స్ పై ప్రత్యేక దృష్టిసారించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలని సూచించారు. అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని నివారించాలన్నారు. ఒకేషనల్ ల్యాబ్స్ పైనా దృష్టిసారించాలని ఆదేశించారు. ఇంటర్ లో ఒకేషనల్ కోర్సులపై దృష్టిసారించడం ద్వారా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

**విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయి.. ఫలితాలపై దృష్టిపెట్టాలి :** పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విషయంలోనూ మంత్రి ఆరా తీశారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఫలితాల మెరుగుదలకు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలని, విద్యావ్యవస్థ బాగుండాలంటే సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ రెండూ ముఖ్యమేనని చెప్పారు. పదో తరగతి పరీక్షా ఫలితాల మెరుగుదలపై దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలన్నారు. 340 మంది ఉన్న పాఠశాలలో మార్పు కనపడాలని, ఆ మార్పు ఫలితాల్లో ప్రతిబింబించాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రశ్నించారు. విద్యార్థులకు ఆటోగ్రాఫ్ లు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.వెంకటేశ్వరరావు, ఆర్జేడీఎస్ నాగమణి, డీఈవో యూవీ సుబ్బారావు, ఎంఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆగస్టు 1 నుంచి చౌక బియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవతో మార్కెట్ ధరలను సమీక్షించి, రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించి అందుబాటు ధరలను నిర్ణయించడం అభినందనీయమన్నారు.

ఆగస్టు 1 నుంచి రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బీపీటీ సూపర్ ఫైన్ బియ్యాన్ని కిలో రూ. 52కు, గ్రేడ్-1 పచ్చి బియ్యాన్ని కిలో రూ. 50కు విక్రయించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ చర్యతో సామాన్య కుటుంబాలకు నాణ్యమైన బియ్యం తక్కువ ధరకే అందుబాటులోకి వస్తుందని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందనే విషయాన్ని మరోసారి చాటిచెప్పిందన్నారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ పాలనాపరమైన నిర్ణయం వల్ల ధరల భారం తగ్గడంతో పాటు బహిరంగ మార్కెట్లో ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఆగస్టు 1 నుంచి ప్రారంభమయ్యే ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పీహెచ్‌సీలకు ఫలితాలే కొలమానం

(మొదటి పేజీ తరువాయి)

పీహెచ్‌సీలను మరింత జవాబుదారీగా మార్చడమే ఈ విధానం లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది.

కొత్త విధానంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, టీనేజ్ గర్భధారణలు, హైరిస్క్ గర్భిణుల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల శాతం, శిశువులకు పూర్తి స్థాయి టీకాలు, పోషకాహార లోపాల గుర్తింపు, పిల్లలకు చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే రక్తపోటు, మధుమేహం, సాధారణ క్యాన్సర్ల స్క్రీనింగ్, నిరంతర చికిత్స, క్యాన్సర్ అనుమానితులను సకాలంలో ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించడం కూడా పనితీరు సూచికల్లో భాగంగా ఉంటాయి. పీహెచ్‌సీల్లో చికిత్స పొందిన ప్రజలు ఐవీఆర్ఎస్ ద్వారా ఇచ్చే అభిప్రాయాన్ని కూడా ర్యాంకింగ్‌లో పరిగణనలోకి తీసుకోనున్నారు. వైద్యులు, సిబ్బంది ప్రవర్తన, పరిశుభ్రత, మందుల లభ్యత, వేచి ఉండే సమయం వంటి అంశాలపై ప్రజల సంతృప్తి కూడా మార్కులపై ప్రభావం చూపనుంది.

మొత్తం 21 పనితీరు సూచికల్లో ఒక్కో అంశానికి గరిష్ఠంగా ఒక పాయింట్ కేటాయించి, సాధించిన స్కోరును శాతంగా మార్చి గ్రేడింగ్ చేస్తారు. 80 నుంచి 100 శాతం స్కోరు సాధించిన పీహెచ్‌సీలకు 'ఏ' గ్రేడ్, 70 నుంచి 80 శాతం లోపు 'బీ' గ్రేడ్, 60 నుంచి 70 శాతం లోపు 'సీ' గ్రేడ్, 60 శాతం కంటే తక్కువ స్కోరు సాధించిన కేంద్రాలకు 'డీ' గ్రేడ్ కేటాయిస్తారు. నెలనెలా ర్యాంకులు ప్రకటించడం ద్వారా వెనుకబడిన పీహెచ్‌సీలను వెంటనే గుర్తించి లోపాలను సరిదిద్దే అవకాశం ఉంటుందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్ జి. వీరపాండియన్ తెలిపారు.

## ఎల్‌నినోకు ముందస్తు సన్నద్ధత

(మొదటి పేజీ తరువాయి)

ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు... టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సి.ఆర్.డి.ఏ చెక్ పోస్టులు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానం



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** సి.ఆర్.డి.ఏ పరిధిలో 14 చెక్ పోస్టులు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం జరిగిన ఒక సమావేశంలో తెలిపారు. 14 చెక్ పోస్టులు వద్ద 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. ఆసక్తి కల సంస్థలు ఈ నెల 30వ తేదీలోగా టెండర్లు సమర్పించవచ్చని చెప్పారు. అదే రోజున టెండర్లు ఓపెన్ చేయడం జరుగుతుందని అన్నారు. వివరాలను గుంటూరు జిల్లా అధికారిక వెబ్సైట్ వెబ్ ఊఊఊ.స్రబతీబతీ.ఖజూ.స్రశీజ.ఱఅ లో పొందుపరచడం జరుగుతుందని అన్నారు.

# డీఎస్సీపై చర్చకు సిద్ధం



**పెనమలూరు (విజయవాడ) (జర్నలిస్ట్ ఫైల్) :** డీఎస్సీపై గొడ్డలి పార్టీ అధినేత చేస్తున్న ఆరోపణలపై చర్చకు తాను సిద్ధం అని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ జగన్‌కు సవాల్ విసిరారు. కంకిపాడు ఆయాన్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ... డీఎస్సీపై ఆరోపణలతోపాటు వైసీపీ హయాంలో లిక్కర్ భూ కుంభకోణాలపై కూడా చర్చకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. 2లక్షల టీచర్ పోస్టులు భర్తీచేసిన చరిత్ర టీడీపీది అని, ఐదేళ్ల వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని నీచ చరిత్ర జగన్‌ది అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లను అమలుచేసి అత్యంత పారదర్శకంగా డిఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతున్నారు, 150రోజుల్లో విజయవంతంగా డిఎస్సీ నిర్వహిస్తే 150కేసులు వేసి అడ్డుకోవాలని చూశారు, వారు వేసిన కేసులన్నీ గౌరవ న్యాయస్థానాలు కొట్టివేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అభివృద్ధి, సంక్షేమం అయితే, గొడ్డలి పార్టీ విధానం విధ్వంసం, బూతులు, బాబాయిని గొడ్డలిపార్టీతో లేపేయడం, తల్లి,చెల్లిని ఇంటినుంచి తరిమేయడం. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ కేడర్ పై ఉందన్నారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్ కు క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) అనే జబ్బు ఉంది. కూటమి ప్రభుత్వం తెచ్చిన ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, రాయల్ ఎన్ ఫీల్డ్ పరిశ్రమలను తానే తెచ్చానని చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణాలని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళ్తున్నామని, వీటన్నింటినీ పార్టీ కేడర్ ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోకేష్ కోరారు.

**పసుపుజెండానే మా బలం, బలగం:** పసుపుజెండా, కార్యకర్తలు లేకపోతే వేదికపైన ఉన్న మాకు పదవులు లేవు. ప్రతిపక్షంలో ఉండగా ఎత్తిన పసుపుజెండా దించకుండా అహర్నిశలు పార్టీకోసం కష్టపడింది తెలుగుదేశం కార్యకర్తలు. టిడిపి స్థాపించిన ముహూర్తబలం అద్భుతమైంది. ఓడిపోయిన దగ్గరే గెలవడం మనకు కొత్తకాదు. టిడిపి లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన వారి పరిస్థితి ఏమైందో మీకే బాగా తెలుసు. దివంగత ఎన్టీఆర్ జన్మించిన గొప్పనేల కృష్ణాజిల్లా. మీ పట్టుదల, పౌరుషం వేరు. యువగళం పాదయాత్రలో వచ్చినపుడు తెల్లవారుజామున 4గంటలవరకు నన్ను నడిపించారు. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి కూడా నాకోసం ఎదురుచూశారు. మీ అభిమానం జీవితాంతం నా గుండెల్లో ఉంటుంది. నమ్ముకున్న సిద్ధాంతాల కోసం 226రోజులు, 3132 కి.మీ.ల మేర నేను చేపట్టిన యువగళం పాదయాత్రను ముందుండి నడిపించింది కార్యకర్తలే. యాత్రను అడ్డుకోవాలని చూసినపుడు రోడ్డుపైకి వచ్చి నిలబడి వైసిపి సైకోలకు సినిమా చూపించారు. పెనమలూరు నియోజకవర్గంలో 10కి ఆరుసార్లు గెలిచాం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నిలబడి పోరాడే వ్యక్తి ఎమ్మెల్యే బోడె ప్రసాద్. సత్యనారాయణ అనే సీనియర్ కార్యకర్త ఇంటికి వెళ్లాను. తన కిడ్నీ దెబ్బతింటే ఎమ్మెల్యే ఆర్థికసాయం చేసి కాపాడారని చెప్పారు.

**కార్యకర్తే అధినేత నినాదాన్ని చేతల్లో చూపిస్తున్నాం:** మారిన కాలానికి అనుగుణంగా 2025 మహానాడులో ఆరుశాసనాలు చేశాం. అందులో నా మనసుకు దగ్గరైంది కార్యకర్తే అధినేత. ఇది మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నాం. చంద్రబాబు, నేను నియోజకవర్గాలకు వెళినపుడు కార్యకర్తలను కలిశాకే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అధ్యక్షుడి పక్కన సామాన్య కార్యకర్తలను కూర్చోబెట్టాం. కేంద్ర, రాష్ట్ర మంత్రులు వేదిక ముందు కూర్చున్నారు. కార్యకర్తే అధినేత అనే సిద్ధాంతాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం. ప్రతిపక్షంలో కార్యకర్తల త్యాగాలు చూశాం. తోటచంద్రయ్య మెడపై కత్తిపెట్టి వైసిపికి జైకొట్టమంటే... జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారు. ఆయన కుమారుడికి చట్టసవరణ చేసి శాశ్వత ఉద్యోగం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలచి, భరోసా ఇచ్చాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి బెదిరింపులను లెక్కచేయకుండా తొడగొట్టి నామినేషన్ వేసిన అంజిరెడ్డి తాత, రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ వదలని పల్నాడు మహిళ మంజులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి. నా తెలుగుదేశం – నా బాధ్యత అనే నినాదాన్ని అందరూ కలసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి. బూత్, యూనిట్, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రతి ఒక్కరిలో ఆ భావన రావాలి. కార్యకర్తలంతా కూడా సొంత కాళ్లపై నిలబడి, నాయకులుగా ఎదగాలి.

**పనిచేసే వారిని గుర్తించేందుకే మై టిడిపి యాప్ తెచ్చాం :** తెలుగుదేశం పార్టీ నాయకులంతా మైటిడిపి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షలమంది నాయకులు ఉన్నారు. ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకే టెక్నాలజీని అనుసంధానించాం. ప్రమాదంలో చనిపోయిన వారికి 5లక్షలు ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం. వారి పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలులో చదివిస్తున్నాం. ఫ్యాక్షన్ దాడిలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను చదివించి ప్రయోజకులను చేశాం. కార్యకర్తల ఆరోగ్యానికి సైతం అత్యంత ప్రాతినిధ్యం ఇస్తున్నాం. కేంద్ర కార్యాలయంలో యూనిట్, బూత్ ఇన్ చార్జిలకు రక్తపరీక్షలు చేయిస్తుంటే 75శాతంమంది షుగర్, బిపి, కొలెస్ట్రాల్ బయటపడుతున్నాయి. ప్రతినియోజకవర్గంలో 3వేలమంది నాయకులకు రక్తపరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా ఇంటికి పంపించే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుంది.

**ఇంటింటికీ తెలుగుదేశంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలి:** నేటినుంచి ప్రారంభమైన ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్) కార్యక్రమం ద్వారా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను పట్టుదల, క్రమశిక్షణతో అమలుచేయాలని కోరుతున్నా. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, గొడ్డలి పార్టీ విధ్వంసం, ఫేక్ ప్రచారాలను ప్రజలకు వివరించాలి. టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల మధ్య ఐక్యత చాలా అవసరం. నాయకులు, కార్యకర్తలంతా రాష్ట్రంలోని ప్రతి గడప తొక్కాలి.... బాగా పనిచేసిన వారిని ఉత్తమ కార్యకర్తగా గుర్తిస్తా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిస్థానాల్లో తిరిగి కూటమి గెలిచేలా కష్టపడాలి. ఆర్థిక ఇబ్బందులున్నా 4వేల పెన్షన్, స్త్రీశక్తి, తల్లికి వందనం, చేనేతలకు ఉచిత విద్యుత్, అన్నక్యాంటీన్లు, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలెండర్లు వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలుచేస్తున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు పెద్దఎత్తున పరిశ్రమలను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. అయితే భవిష్యత్ ఎన్నికల్లో విజయానికి సంక్షేమం, అభివృద్ధి ఒక భాగం. ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారితో మమేకం కావాలి. వారితో ఎమోషనల్ కనెక్టివిటీ ముఖ్యం. ప్రజలతో అనుబంధం వల్లే మంగళగిరిలో నేను 91వేలమెజారిటీతో విజయం సాధించానని లోకేష్ వివరించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ పాల్గొన్నారు.

# భోగాపురం వేడుకలకు సర్వం సిద్ధం



**భోగాపురం(జర్నలిస్ట్ ఫైల్) :** వచ్చే నెల ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం కానున్న భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీఎంఆర్ భోగాపురం విమానాశ్రయం పరిపాలన భవనంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం జిల్లా కలెక్టర్ రాందాస్ రెడ్డి, జిల్లా ఎస్పీ, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర గర్వకారణంగా నిలిచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని దేశం దృష్టిని ఆకర్షించేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, పార్కింగ్, వేదిక నిర్వహణ, ప్రజా సౌకర్యాలు తదితర అన్ని ఏర్పాట్లను శాఖల మధ్య సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా సీఎం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. 'ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు' అనే నినాదంతో ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణలో ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు పోటీపడాలని, భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు గేమ్ ఛేంజర్‌గా మారుతుందని పేర్కొన్నారు.

యువత కోసం వాలీబాల్, రన్, పాటలు, పద్యాల పోటీలు నిర్వహించాలని, వివిధ విభాగాల్లో గెలుపొందిన 600 మందిని విజేతలుగా ప్రకటించాలని ఆదేశించారు. విమానాశ్రయం ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేలా పోటీలు నిర్వహించాలని, విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సూచించారు.

ఈ నెల 31వ తేదీ రాత్రి నుంచే డ్రోన్ షో నిర్వహించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జాతీయ జెండాలతో చిన్నారులు ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విమానాశ్రయం ప్రారంభోత్సవ సమయంలో 13 వేల మందితో థింసా నృత్య ప్రదర్శన నిర్వహించి గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాసన సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భోగాపురంతో ఉత్తరాంధ్రకు కొత్త దిశ




ఆగస్ట్ 1న ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులకు సేవలందించే స్థాయికి విస్తరించేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్, స్మార్ట్ సర్వైలెన్స్, ఇంటిగ్రేటెడ్ ఆపరేషనల్ కంట్రోల్ వంటి ఆధునిక సదుపాయాలు కల్పించారు.

ఉత్తరాంధ్ర ఎగుమతులు, పారిశ్రామికాభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం కీలకంగా మారనుంది. ఏటా 25 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కార్గో టెర్మినల్, కోల్డ్ చైన్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. విమానాశ్రయానికి అనుబంధంగా రూ. 20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఏవియేషన్ హబ్, ఏరోస్పేస్, డిఫెన్స్ పార్క్, ఎంఆర్‌వో కేంద్రాలు, లాజిస్టిక్స్, పరిశోధన, శిక్షణ సంస్థలను అభివృద్ధి చేయనున్నారు. అలాగే ఏవియేషన్ ఎడ్యుసిటీ ద్వారా విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది.

భోగాపురం విమానాశ్రయాన్ని ఉత్తరాంధ్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే ప్రాజెక్టుగా ప్రభుత్వం అభివర్ణించింది. పర్యాటకం, హాస్పిటాలిటీ, ఐటీ, ఫార్మా, మెరైన్, ఏరోస్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్ రంగాలకు ఇది కొత్త ఊతం ఇవ్వనుందని తెలిపింది. భూసేకరణ, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,582.97 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించింది. 2019లో శంకుస్థాపన అనంతరం నిర్మాణంలో జాప్యం జరిగినప్పటికీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువుకంటే ఐదు నెలల ముందే పూర్తి చేసినట్లు పేర్కొంది. ఆగస్టు 1న ప్రారంభం అనంతరం ఉత్తరాంధ్రకు విమానయాన, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# హంద్రీనీవాతో కుప్పానికి జలకళ

(మొదటి పేజీ తరువాయి)



మన రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారు. కుప్పంలో టూరిజం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. టూరిజం అభివృద్ధి ద్వారా మన స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. కుప్పంలో ఎకో టూరిజం అభివృద్ధికి చంద్రబాబు రూ. 7 కోట్లు కేటాయించారు. పర్యాటకం కోసం ప్రభుత్వం రూ. 3.5 కోట్లు ఖర్చుచేసింది. స్థానికంగా పది ఎకరాల్లో జింకల పార్కు రాబోతోంది. జంగిల్ హట్ రిసార్ట్, చిన్నారులకు ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేయబోతున్నారని నారా భువనేశ్వరి తెలిపారు.


**హంద్రీనీవాతో కుప్పానికి కృష్ణాజలాలు :** హంద్రీనీవా ద్వారా కుప్పానికి చంద్రబాబు కృష్ణా జలాలు తీసుకొచ్చారు. దీని వల్ల 6 వేల ఎకరాలకు సాగు నీరు అందుతోంది. ప్రస్తుతం 110 చెరువులు నింపారు. రానున్న రోజుల్లో అన్నీ చెరువులకూ కృష్ణా నీళ్లు చేరతాయి. ననియాల పంచాయతీ పరిధిలో రూ. 20 లక్షలతో రహదారులు, రూ. 40 లక్షలతో పంచాయతీ భవనం నిర్మించారు. రూ. 32 లక్షల వ్యయంతో ఆస్పత్రిని ఆధునీకరించారు. పీ4 కింద పేదలను ఆదుకుంటున్నారు. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ. లక్ష చొప్పున 10 మందికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం పీ4 ద్వారా అందింది. తాండలో 153 మందికి పింఛను అందుతోంది. తల్లికి వందనం పథకం కింద 144 మందికి రూ. 21 లక్షలు జమ చేశారు. రామాపురం తాండ, విరియాల తాండలో వాటర్ ట్యాంకర్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సౌకర్యం, వీధి లైట్ల ఏర్పాటు, గోకులం షెడ్ల మంజూరు, రామాపురం తాండలో చెక్ డ్యామ్ ఏర్పాటు చేయాలని కోరారని నారా భువనేశ్వరి తెలిపారు.

**మహిళలు ధైర్యంగా ముందడుగేయాలి :** రామకుప్పం మండలం, పీఎంకే తాండ మహిళలతో నారా భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో రామకుప్పం మండలంలోని తాండాల్లో తెలుగు దేశం జెండా ఎగిరింది. చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు కుప్పం ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో మీకు తెలుసు. సీఎం చంద్రబాబు కుప్పానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. నియోజకవర్గానికి ఒకేసారి 30 పరిశ్రమలు తెచ్చారు. ఈ పరిశ్రమల ద్వారా వేలాదిమందికి ఉపాధి, ఉద్యోగా అవకాశాలు లభిస్తాయి. మహిళలు ఇంటికే పరిమితం కాకూడదు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా మహిళలు శిక్షణ తీసుకుని ఉపాధి అవకాశాలు పొందాలి. ఒకప్పుడు బిజినెస్ అంటే నాకూ తెలీదు. ధైర్యంగా ముందుడుగు వేస్తేనే ఏదైనా సాధించగలం. గతంలో మన కుప్పానికి నీటి ఎద్దడి ఎక్కువగా ఉండేది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు హంద్రీనీవా ద్వారా కుప్పానికి కృష్ణాజలాలు తీసుకొచ్చి దశాబ్దాల కల నెరవేర్చారు. నదుల అనుసంధానంతో సాగు, తాగు నీరు అందిస్తున్నారని నారా భువనేశ్వరి చెప్పారు.

**గత పాలనలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛాలేదు :** గత ప్రభుత్వంలో రాష్ట్రంలో పాలన ఎలా ఉందో అందరూ చూశారు. స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితులు కూడా లేవు. చంద్రబాబు సుపరిపాలన అందిస్తారనే నమ్మకంతో కూటమిని ప్రజలు గెలిపించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే ఎన్టీఆర్ భరోసా, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, స్త్రీ శక్తి , అన్నా క్యాంటీన్లను విజయవంతంగా అమలు చేస్తోంది. పీఎంకే తాండాలో అర్హులందరికీ సంక్షేమం అందుతోంది. పంచాయతీ పరిధిలో రూ. 75 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, రూ. 30 లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణం చేపట్టారు. రూ. 3 లక్షల వ్యయంతో 3 బోర్లు మరమ్మతులు చేశారు. కమ్యూనిటీ భవనం నిర్మించారు. ఈ తాండలో గోకులం షెడ్లు నిర్మించేందుకు రూ. 25 లక్షలు మంజూరు చేశారు. రూ. 25 లక్షలతో ఓం శక్తి దేవాలయాన్ని అభివృద్ధి చేశారని నారా భువనేశ్వరి తెలిపారు.

**నిత్యం ప్రజలకు మేలు చేయాలనే తపన:** రామకుప్పం మండలం పండ్యాలమడుగులో మహిళలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు. ప్రజలే తన కుటుంబంగా సీఎం చంద్రబాబు భావిస్తారు. నిత్యం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచిస్తారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఇచ్చిన ఐటీ పిలుపుతో ప్రపంచమంతా మన తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తెస్తోంది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు చేస్తున్నారు. పేదలకు రూ. 5కే కడుపు నిండా భోజనం అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో మాట్లాడాలంటేనే ప్రజలు భయపడే వారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఎకో టూరిజం అభివృద్ధి జరుగుతోంది. టూరిజం అభివృద్ధితో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. హంద్రీనీవాతో కుప్పం నియోజకవర్గంలో నీటి కష్టాలు తీర్చారు. ఈ గ్రామంలో 450 మందికి తల్లికి వందనం, 492 మందికి పింఛన్లు , 493 మందికి అన్నదాత సుఖీభవ పథకాల లబ్ధి అందుతోంది. మహిళతో ఆర్థికంగా బలంగా ఉండాలి. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళలకు నైపుణ్యంలో శిక్షణ అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించిన మైదుకూరు ఎమ్మెల్యే



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** మైదుకూరు మున్సిపాలిటీ 13వ వార్డు శ్రీరామ్ నగర్ (హైస్కూల్ ఎదురుగా)లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు.

అనంతరం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ గ్రాంట్ కింద రూ. 25 లక్షల నిధులతో 13వ వార్డులో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన అనంతరం వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు నరసింహులు, కూటమి ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు వార్డు ప్రజలు, అభిమానులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి స్థానం బీజేపీ గెలవాలి



- **బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ నారాయణ**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ నారాయణ పిలుపునిచ్చారు. గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ సంస్థాగత సమావేశం రింగ్‌రోడ్డులోని సూర్యదేవర కళ్యాణ మండపంలో క్రిష్టిపాటి నారాయణరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వల్లూరి జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ, బూత్ స్థాయి నుంచి అసెంబ్లీ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసి కార్యకర్తలు ప్రజల మధ్య చురుకుగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రెయినేజీ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి బూత్‌లో బలమైన కమిటీలు ఏర్పాటు చేసి, కూటమి పార్టీలతో సమన్వయంగా పనిచేయాలన్నారు.

'జనతా వారధి' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. యువత, మహిళలు, చిన్న వ్యాపారులు, విద్యార్థులతో ప్రత్యక్ష అనుసంధానం పెంచి సేవా కార్యక్రమాల ద్వారా పార్టీని మరింత ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి మేకల హనుమంతరావు మాట్లాడుతూ, గుంటూరు పశ్చిమలో పార్టీకి బలమైన నాయకత్వం, కార్యకర్తల బలం ఉన్నందున స్థానిక ఎన్నికల్లో దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 'మన ఊరు--మన జెండా' కార్యక్రమాన్ని ప్రతి వార్డులో విస్తృతంగా నిర్వహించి, జెండా దిమ్మెలపై ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, అభివృద్ధి వివరాలు ప్రజలకు నేరుగా తెలిసేలా చేయాలని సూచించారు.

సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరు తిరుపతిరావు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ మకుటం శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, మండల, శక్తికేంద్ర, పోలింగ్ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఇంటికి చేరవేస్తాం - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు ఎన్నికలు లేకపోయినా ప్రజల గడపకు వస్తున్నామని, కూటమి ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఇంటికి చేరవేస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ వేళాంగిణి నగర్ ఆర్చి వద్ద నుంచి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో "ఇంటింటికి కూటమి ప్రభుత్వం -- సంక్షేమ విజయాలు" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతి రావు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్‌రావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకటేష్ యాదవ్‌తో పాటు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు అందించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ఇంటింటికీ చేర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగాయని, ఒకవైపు పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల కల్పన, ఉద్యోగావకాశాల సృష్టి కొనసాగుతుండగా మరోవైపు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ఎక్కువ స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల్లో ఎలాంటి అసంతృప్తి లేకుండా అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సమాజంలో ఇప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధ్వంసకర శక్తులు ఉన్నాయని, అందుకే ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు నేరుగా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బూత్, ప్రతి గడపకు చేరుకుని ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. "వేళాంగిణి నగర్ రోడ్లపై ఎన్నికల సమయంలో ఓటు అడిగాం. ఇప్పుడు ఎలాంటి ఎన్నికలు లేకపోయినా, ఎలాంటి రాజకీయ అవసరం లేకపోయినా ప్రజల వద్దకు వచ్చి మేము చేసిన మంచి ఏమిటో చెప్పడం మా బాధ్యతగా భావిస్తున్నాం. అలాగే ప్రజలకు ఇంకా ఏమి చేయగలమో తెలుసుకునే అవకాశంగా కూడా ఈ కార్యక్రమాన్ని తీసుకుంటున్నాం" అని గళ్ళా మాధవి పేర్కొన్నారు.

49వ డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటైన వేళాంగిణి నగర్ మెయిన్ రోడ్డును అభివృద్ధి చేశామని తెలిపారు. వర్షాకాలంలో మోకాళ్ల లోతు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన పరిస్థితులను మార్చి, రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచామని చెప్పారు. అలాగే డివిజన్ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టి దూర ప్రాంతాల వరకు మౌలిక సదుపాయాలు కల్పించామని వివరించారు. కొండయ్య కాలనీ రోడ్డును విస్తరించాల్సిన అవసరాన్ని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని, ఆ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించామని, ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఆ పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు సులభంగా రాకపోకలు సాగించేలా రహదారి విస్తరణ చేపడతామని వెల్లడించారు.

సంక్షేమ రంగంలో తల్లికి వందనం, సీఎం రిలీఫ్ ఫండ్, ఉచిత వైద్య శిబిరాలు తదితర పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి 49వ డివిజన్‌లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చామని, గత ప్రభుత్వ హయాంలో దశాబ్దకాలంగా నిర్లక్ష్యానికి గురైన పూడికతీత పనులను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పూర్తి చేశామని పేర్కొన్నారు.

డివిజన్ ప్రజలు అభివృద్ధి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ తమకు హర్షాతిరేకాలతో స్వాగతం పలుకుతున్నారని, ఇది మరింత బాధ్యతను పెంచుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలగతోటి సుధీర్, మద్దిరాల మ్యానీ, నిమ్మల శేషయ్య, కఠారి అశోక్, మేళం సైద్ధయ్య, జొన్నలగడ్డ ఉదయ్ భాను, బెజ్జం అనిల్, మార్క్ మరియు ఎన్డీయే నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సెప్టెంబర్-2026 లో జీఎన్ఎం సప్లిమెంటరీ పరీక్షలు

- **డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. ఏ. విష్ణువర్ధన్**

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని జీఎన్ఎం విద్యార్థుల కోసం సెప్టెంబర్–2026 లో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్య విద్యా సంచాలకులు డా. ఎ. విష్ణువర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సప్లిమెంటరీ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ పరీక్షలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్ల ద్వారా పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పరీక్షల షెడ్యూల్, పరీక్ష ఫీజు తదితర పూర్తి వివరాలు వైద్య విద్యా సంచాలకుల కార్యాలయం అధికారిక వెబ్‌సైట్ https://dme.ap.nic.in లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. ఏ విష్ణువర్ధన్ ఆ ప్రకటనలో కోరారు.

# సంత్ రవిదాస్ ఆశయాలే సామాజిక సామరసతకు మార్గం

- **650వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 'సంత్ రవిదాస్ మహా అభియాన్'**
- **గురు పౌర్ణమి నుంచి రవిదాస్ జయంతి వరకు విస్తృత కార్యక్రమాల**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్**



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):** సమానత్వం, సామాజిక సమరసత, మానవతా విలువల స్థాపనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సంత్ రవిదాస్ మహారాజ్ అని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్. మాధవ్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాల కార్యశాల సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సంత్ రవిదాస్ మహా అభియాన్లో భా గంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా విస్తృత కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా సమావేశంలో బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్, జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గంగిరెడ్డి రాకేష్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనం శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ముని సుబ్రహ్మణ్యం, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గూడిసె దేవానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ, సుమారు 650 సంవత్సరాల క్రితం జన్మించిన సంత్ రవిదాస్ ప్రతి మనిషిలో ఒకే ఆత్మ, ఒకే దైవ చైతన్యం ఉందని బోధించారని అన్నారు. కులం, వర్ణం, మతం అనే భేదాలకు అతీతంగా మానవత్వమే పరమ ధర్మమని ఆయన ప్రపంచానికి చాటి చెప్పారని పేర్కొన్నారు.

14వ శతాబ్దంలో విదేశీ దాడులు, బలవంతపు మత మార్పిడులు ఒకవైపు, సమాజంలో కుల వివక్ష, అంటరానితనం మరోవైపు తీవ్రంగా ఉన్న సమయంలో సంత్ రవిదాస్ సమానత్వ భావనను ప్రజల్లో నాటారని తెలిపారు. వివక్షను స్వయంగా అనుభవించినప్పటికీ ద్వేషాన్ని కాకుండా ప్రేమ, భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక సమరసతనే తన జీవిత మార్గంగా ఎంచుకుని సమాజ సంస్కరణ కోసం కృషి చేశారని కొనియాడారు.

సాధారణ ప్రజలకు అర్థమయ్యే భాషలో పద్యాలు, దోహాలు, భక్తి గీతాల ద్వారా సంత్ రవిదాస్ తన సందేశాన్ని విస్తృతంగా చాటారని పేర్కొన్నారు. ఆయన ఆధ్యాత్మిక గొప్పతనానికి నిదర్శనంగా సిక్కు మత పవిత్ర గ్రంథమైన గురు గ్రంథ్ సాహిబ్లో ఆయన రచించిన 41 దోహాలకు స్థానం లభించిందని గుర్తు చేశారు.

సంత్ రవిదాస్ 650వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న "సంత్ రవిదాస్ మహా అభియాన్" గురు పౌర్ణమి నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే రవిదాస్ జయంతి వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కలశ యాత్రలు, సామాజిక సమరసత సమావేశాలు, పుస్తకావిష్కరణలు, లఘు చిత్రాల ప్రదర్శనలు, యువతకు అవగాహన కార్యక్రమాలు, గ్రామ స్థాయి చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంత్ రవిదాస్ బోధించిన సమానత్వం, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఇంటికీ, ప్రతి గ్రామానికీ చేర్చడమే ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమని పి.వి.ఎన్. మాధవ్ పేర్కొన్నారు. కుల, వర్గ, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి సామాజిక సమరసతను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పిఠాపురం అభివృద్ధి పనులపై పవన్ కళ్యాణ్ సమీక్ష



- **రోడ్ల నాణ్యత, తాగునీటి పథకం, పాఠశాలలు, పారిశుధ్యంపై అధికారులకు ఆదేశాలు**

**పిఠాపురం(జర్నలిస్ట్ ఫైల్) :** పిఠాపురం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రజా సేవల అమలుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు కార్యాలయ సిబ్బందిని నియోజకవర్గానికి పంపించి, వారు సమర్పించిన నివేదికలను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన రహదారుల నాణ్యత, నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకం, దేవాదాయ శాఖ అభివృద్ధి పనులు, భజన మందిరాల నిర్మాణ ప్రణాళికలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు.

నియోజకవర్గంలోని అన్ని రహదారులను మెరుగుపర్చే లక్ష్యంతో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 288 సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు అధికారులు వివరించారు. నిర్మించిన రోడ్ల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కార్యాలయ సిబ్బందికి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన ప్రహరీ గోడల పనులను కూడా తనిఖీ చేయాలని సూచించారు.

యు.కొత్తపల్లి మండలంలోని నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకం విస్తరణ పనులు పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. త్వరలో జరగనున్న పిఠాపురం పర్యటనలో ఈ పథకాన్ని ప్రజలకు అంకితం చేసేలా ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు, ఫిల్టర్ బెడ్లు, సంపుల నిర్మాణంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా యు.కొత్తపల్లి మండలంలోని 52 ఆవాసాలకు తాగునీరు అందించనున్నట్లు తెలిపారు.

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పిఠాపురంలోని ప్రధాన ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు టీటీడీ సహకారంతో నిర్మించనున్న భజన మందిరాల ప్రణాళికలను కూడా సమీక్షించారు. నియోజకవర్గవ్యాప్తంగా 100 భజన మందిరాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి, స్థల సేకరణ, ఆలయ కమిటీల ఏర్పాటు తదితర అంశాల్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని పవన్ కళ్యాణ్ సూచించారు. నీటి లభ్యత ఆధారంగా రైతులకు నీటి విడుదల క్యాలెండర్ రూపొందించి అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# గుంటూరు సౌత్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పూర్ణచంద్రరావు



- **జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ**

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు జిల్లా సౌత్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి. పూర్ణచంద్రరావు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ పూర్ణచంద్రరావు ఎస్పీకి పూల మొక్కను అందజేశారు.

అనంతరం ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ చట్టం, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షిస్తూ పూర్ణచంద్రరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఏలూరు డీటీసీ నుంచి బదిలీపై గుంటూరు సౌత్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పూర్ణచంద్రరావు, అనంతరం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు పొందారు.

# అంటువ్యాధుల నియంత్రణకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలు బలోపేతం

- **ప్రతి బోధనాసుపత్రిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు తప్పనిసరి**
  **వ్యాధుల నియంత్రణకు 24 గంటల కంట్రోల్ రూమ్‌లు.. స్పెషలిస్టులు సిద్ధంగా ఉండాలి**
  **హెచ్చరికలతోనే అప్రమత్తం కావాలి...ఘటనా స్థలాలకు గంటల వ్యవధిలోనే చేరుకోవాలి**
- **బోధనాసుపత్రులకు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.ఏ.విష్ణువర్ధన్ ఆదేశాలు**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలినప్పుడు ప్రజలకు వేగంగా వైద్యసేవలు అందించడంతోపాటు వ్యాధి వ్యాప్తిని తొలిదశలోనే అడ్డుకునేందుకు డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డిఎంఈ) డా.ఏ.విష్ణువర్ధన్ ముందస్తు చర్యలు చేపట్టరు. కమ్యూనిటీ మెడిసిన్, సూక్ష్మజీవశాస్త్రం, జనరల్ మెడిసిన్ నిపుణులతో రాష్ట్రస్థాయి సత్వర స్పందన బృందాన్ని ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశరు. దీనికనుగుణంగా ప్రతి బోధనాసుపత్రిలో ఇటువంటి బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్థానికంగా అంటువ్యాధుల ప్రభావం తీవ్రతను అనుసరించి సదరు ప్రాంతాలకు గంటల వ్యవధిలోనే ఈ బృందాలు చేరుకునే నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న విధానాన్ని పునస్సమీక్షించి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఎక్కడైనా వ్యాధి ప్రబలినట్లు సమాచారం అందితే సదరు బృందం రెండు నుంచి నాలుగు గంటల్లోగా అక్కడికి చేరుకుంటుంది. వ్యాధి సోకినవారిని గుర్తించడం, వ్యాప్తికి కారణాలను తెలుసుకోవడం, రోగులతో సన్నిహితంగా ఉన్నవారి వివరాలు సేకరించడం, నమూనాలను పరీక్షించడం వంటి చర్యలను వెంటనే చేపడుతుంది. కేసులు ఒక్కసారిగా పెరిగినా, ఒకే ప్రాంతంలో ఎక్కువ మంది అనారోగ్యానికి గురైనా తక్షణమే ఈ బృందం రంగంలోకి దిగుతుంది.

**ఇందుకనుగుణంగా... :** సంబంధిత ఆసుపత్రిలో 24 గంటలూ పనిచేసే నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి చికిత్స, మందులు, ఆక్సిజన్, పడకలు, రక్షణ పరికరాల లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తారు. తీవ్ర అనారోగ్యానికి గురైన రోగుల కోసం ప్రత్యేక వార్డులు, హెచ్‌డీయూలు, ఐసీయూలను సిద్ధం చేయనున్నారు. అన్ని ఆసుపత్రుల్లో ఒకే విధమైన చికిత్స అందేలా ప్రామాణిక వైద్య విధానాలను అమలు చేస్తారు. నమూనాల సేకరణకు అవసరమైన కిట్లు, క్షేత్రస్థాయి పర్యటనలకు ప్రత్యేక వాహనాలను కూడా అందుబాటులో ఉంచుతారు.

**స్పెషలిస్టు వైద్యుల్ని కూడా సిద్ధం చేయాలి**

శ్వాసకోశ వ్యాధులు ప్రబలితే ఊపిరితిత్తుల వైద్యులు, పిల్లల్లో వ్యాధులు పెరిగితే చిన్నపిల్లల వైద్యులు, అత్యవసర చికిత్స అవసరమైనప్పుడు అ-నస్తీషియా, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు వెంటనే సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంఈ బోధనాసుపత్రులకు స్పష్టం చేసింది. అంటువ్యాధుల హెచ్చరికలు ఉన్న సమయంలో బృంద సభ్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొంది. ఈ కొత్త వ్యవస్థతో వ్యాధులను తొలిదశలోనే గుర్తించి, వేగంగా నియంత్రించడంతోపాటు బాధితులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు మార్గం సుగమం అవుతుందని డిఎంఈ డాక్టర్ విష్ణువర్దన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# యువత విద్యార్థి ర్యాలీ లోగోను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి



**మైదుకూరు (జర్నలిస్ట్ ఫైల్):** మైదుకూరు పార్టీ ఆఫీస్ నందు యువత విద్యార్థి ర్యాలీ లోగో ఆవిష్కరించిన లిమైదుకూరు మాజీ శాసనసభ్యులు మరియు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి మైదుకూరు విద్యార్థి విభాగం అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి మైదుకూరు నియోజవర్గం యువత అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి జిల్లా వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శి నల్లపురెడ్డి ప్రశాంత్ రెడ్డి రాయుడు . ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షులు ఏపీ లింగన్న మైదుకూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మూలే భరత్ కుమార్ రెడ్డి మరియు షరీఫ్ 6వార్డు మండల కన్వీనర్ నరసింహారెడ్డి, మైదుకూరు నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు మాబుచన్ తదితరులు పాల్గొన్నారు

# కొండపాటూరు హై స్కూల్‌ను తనిఖీ చేసిన ఎం ఈ ఓ



**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** కాకుమాను మండలం పరిధిలోని కొండపాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యా శాఖ అధికారి కే ఎఫ్ కెనేడి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల మౌలిక వసతుల గురించి, విద్యార్థుల హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తిన్నారు. భోజనం నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు.

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన 'మిషన్ శక్తిశాట్' కు ఎంపికైన విద్యార్థిని జెస్సీ

- **రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని అభినందించిన మంత్రి**
- **అన్ని విధాల మద్దతుగా నిలుస్తామని భరోసా**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రపంచంలోనే తొలి ఆల్-గర్ల్స్ గ్లోబల్ లూనార్ క్యూబ్ శాట్ 'మిషన్ శక్తిశాట్' కు ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరానికి చెందిన కందుల జెస్సీ, మిషన్ శక్తిశాట్ డైరెక్టర్ శ్రీమతి కేశన్ తో కలిసి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ధవళేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కందుల జెస్సీ.. 'మిషన్ శక్తిశాట్' ఎంపికై రికార్డ్ సృష్టించారు. భారత్ నుంచి ఎంపికైన 20 మంది బాలికల్లో చోటు దక్కించుకుని ఈ ఘనత సాధించిన ఏకైక ఆంధ్రప్రదేశ్ విద్యార్థినిగా నిలిచారు. ఈ సందర్భంగా జెస్సీ మాట్లాడుతూ.. పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ద్వారా చేసిన ప్రయోగాలు తనలో ఆసక్తి రేకెత్తించాయని చెప్పారు. ఏడో తరగతి నుంచే తనకు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి కలిగిందని వివరించారు. మిషన్ శక్తిశాట్ లో మొత్తం 550 సెషన్లు, 21 మాడ్యూల్స్ నేర్చుకున్నట్లు తెలిపారు. భారత్ నుంచి ఎంపికైన 20 మందిలో ఒకరిగా నిలవడం ఆనందంగా ఉందని, భవిష్యత్ లో ఏరోనాటికల్ ఇంజనీర్ కావాలనేది తన లక్ష్యమని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏపీలో అభివృద్ధి చేస్తున్న 22 క్లస్టర్లలో స్పేస్ సిటీ క్లస్టర్ కూడా ఒకటని, అంతరిక్ష రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని వివరించారు. మిషన్ శక్తిశాట్ కు ఎంపికై రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ఈ సందర్భంగా కందుల జెస్సీని మంత్రి లోకేష్ అభినందించారు. భవిష్యత్ లో అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మిషన్ శక్తిశాట్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మిషన్ శక్తిశాట్ డైరెక్టర్, స్పేస్ కిడ్స్ ఇండియా సీఈవో డా.శ్రీమతి కేశన్, సంస్కార ఫౌండేషన్ అధ్యక్షురాలు డా.జ్యోత్స్న తిరునగరి, పాఠశాల ఉపాధ్యాయురాలు కే.మణిమాల పాల్గొన్నారు.

## సైనికుల త్యాగాలతోనే మన దేశానికి నిత్య భద్రత -విద్యా సామాజిక సేవకులను సత్కరించిన జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్





**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** దేశంలో సైనికుల త్యాగాలతోనే మనకు నిత్యం భద్రత ఏర్పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించగలుగుతున్నారని జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ తెలిపారు. స్థానిక ఎన్ ఎస్ సి కాలనీలోని ఫ్రీడమ్ పార్కులో ఆదివారం జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత జిల్లా ఎస్పీ రామోజీ రమేష్ , జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, మాజీ సైనిక ఉద్యోగుల రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ ఎం అరుణ్ తో కలిసి అమర జవాన్లకు ఘనంగా నివాళి అర్పించారు. ఎన్సిసి క్యాడట్లు, మాజీ సైనిక ఉద్యోగులు ఈ నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్గిల్ విజయ్ దివాస్ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ మాట్లాడుతూ అమర జవాన్ల ప్రాణ త్యాగంతోనే జమ్మూ కాశ్మీర్ లోని కార్గిల్ ప్రాంతం రక్షింపబడిందని తెలిపారు. మన జవాన్లు 60 రోజులపాటు శత్రువులతో గడ్డకట్టే చలిలో పోరాడి కార్గిల్ ప్రాంతాన్ని రక్షించారని, ఈ పోరాటంలో 567 మంది మన జవాన్లు అమరులయ్యారని వారి అమరత్వాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివాస్ ను దేశమంతటా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్గిల్ విజయ్ దివాస్ స్ఫూర్తి మరో వందేళ్లు కలకాలం కొనసాగాలని తెలిపారు. విద్యార్థులు, యువత జవాన్ల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ రక్షణలో భాగస్వాములు కావడానికి అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ ఎం అరుణ్ , రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ వరప్రసాద్, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, వెటర్న్ సైనికుల జిల్లా ప్రతినిధి హనుమంతరావు, మాజీ సైనిక ఉద్యోగులు, వివిధ పాఠశాలల, కళాశాలల ఎన్సిసి క్యాడెడ్లు , తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యా , సామాజిక సేవలు అందిస్తున్న ఫిట్ ఇండియా సంస్థ బాధ్యులు ఫర్హా, సంభాని నగర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌరీ, ఉపాధ్యాయురాలు సూర్యకుమారి, స్టేట్ అవార్డు గ్రహీత వార్డెన్ కోటపాటి రుక్మారావు , నిర్మల హృదయ్ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివారెడ్డి లను జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు నిర్వహించిన ఎన్సిసి విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.




## హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ గా మెండెం కిరణ్ ఎన్నిక

**ఖమ్మం, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ గా రైట్ చాయిస్ అకాడమీ అధినేత మెండెం కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం లోని సితార గ్రాండ్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులందరూ కిరణ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఎన్నికను ఏకగ్రీవం చేశారు. గత పదేళ్లుగా జిల్లాలో లక్షలాది మంది యువతను అన్ని రంగాల్లో ప్రోత్సహించడంలో కిరణ్ ముందున్నారని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా మెండెం కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి పాటుపడుతూ , క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షులుగా అశోక్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా వరికూటి మోహన్, కోశాధికారిగా కోపెల తంబి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను



పర్యవేక్షించేందుకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ గా ఎండీ గౌస్, స్టేట్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ మెంబర్ రమేష్, ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ ఉప్పల్ రెడ్డి ఈ ఎన్నికలను పర్యవేక్షించారు.

## కేశంపేటలో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కేశంపేట, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :**

కేశంపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అవుట్‌సోర్సింగ్ విధానంలో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎం. చంద్రశేఖర్ తెలిపారు. బివిస్సి (కంప్యూటర్స్), ఏదైనా డిగ్రీతో పాటు పిజిడిసిఏ, బీటెక్ (కంప్యూటర్స్), ఎంసీఏ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ నియామకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో పాటు అవసరమైన పత్రాలను జత చేసి జూలై 28, 2026 మధ్యాహ్నం 2 గంటలలోపు కేశంపేట మండల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి)లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. నియామకాలు పూర్తిగా అవుట్‌సోర్సింగ్ విధానంలో చేపడతామని అధికారులు వెల్లడించారు.

## గులాబీ జెండాను అడ్డుకోవాలనే కాంగ్రెస్ కుట్రలు సాగవు : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలహీనపరిచే శక్తి ఎవరికీ లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని 8వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మె వద్ద జెండాను ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెలను తొలగించడం, గులాబీ జెండాను అడ్డుకోవడం ద్వారా పార్టీని నిలువరించాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు ఎప్పటికీ ఫలించవని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార అహంకారంతో ప్రగల్భాలు పలుకుతున్నారని ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న స్థానం ఎవరూ చెరపలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అని, కోట్లాది మంది ప్రజల ఆశయాలు, త్యాగాల ప్రతీక అయిన గులాబీ జెండాను అని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామనీ గుర్తు చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రజలకు చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని విమర్శించారు. కనీస పారిశుద్ధ్య నిర్వహణలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,



ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలు చెత్తకుప్పలుగా మారిపోయాయని ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీపై రాజకీయ కక్షతో జెండా దిమ్మెలను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఇటువంటి బెదిరింపులకు, కుట్రలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏమాత్రం భయపడరని, ప్రతి డివిజన్‌లో, ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత ఎత్తుగా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఎప్పటికీ మరచిపోరని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు తగిన సమయంలో ప్రజలే గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

## నాలుగు గుంటల భూమి . సుమారు 20 లక్షల విలువైన భూదానం చేసిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి



**సంగారెడ్డి, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :** సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ నిర్మాణానికి ఆత్మకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల సరళ అమరేందర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి నాలుగు గుంటల విలువైన భూమిని ఆలయానికి దానం సుమారు 20 లక్షల విలువైన భూమిని దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలందరూ పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వరా చారి మాట్లాడుతూ ఎంతో విలువైన భూమిని ఆలయానికి ఇవ్వడం చాలా సంతోషకరమని, వారి కుటుంబ సభ్యులకు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి యొక్క ఆశీర్వాదం ఉండాలని కోరారు. సందర్భంగా ఆత్మకూరు గ్రామ సర్పంచ్ నికిత బింభదర్ చారి మాట్లాడుతూ విలువైన భూమిని ఆలయానికి ఇవ్వడం చాలా గొప్ప విషయం అని, డబ్బు చాలామంది దగ్గర ఉంటుంది కానీ దానం చేసి కొందరిలో ఉంటుందని ఆ కొందరిలో మా ఊరిలోని అమరేందర్ రెడ్డి గారు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు గురురాజు స్వామి, కల్పగూరి ప్రభు, నాగయ్య స్వామి, రమేష్, వినోద్, మరియు ఆలయ కమిటీ సభ్యులు సంగమేశ్వర్ చారి,బక్కన్న చారి , రాములు చారి,నర్సింలు చారి, సదాశివుడు చారి,వీరన్న చారి, రామచందర్ చారి,నిరంజన్ చారి, భిక్షపతి చారి,అనిల్ చారి పాల్గొన్నారు.

## భీమ్ గల్ లో 'జూనియర్ సివిల్ కోర్టు' ప్రారంభం





**నిజామాబాద్, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :** స్థానిక గ్రామీణ ప్రాంత ప్రజలకు, వ్యాజ్యదారులకు వేగవంతమైన మరియు సులువైన న్యాయ సేవలు అందించడమే లక్ష్యంగా స్థానికంగా కోర్టులను ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, నిజామాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ తంగిరాల మాధవీ దేవి తెలిపారు.భీమ్ గల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జూనియర్ సివిల్ జడ్జి–కమ్–జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు'ను ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జస్టిస్ మాధవీ దేవి మాట్లాడుతూ.. భీమ్ గల్ మరియు దాని పరిసర ప్రాంతాల ప్రజలు ఇకపై కోర్టు పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. స్థానికంగా కోర్టు అందుబాటులోకి రావడం వల్ల బాధితులకు సమయంతో పాటు ఆర్థిక భారం కూడా ఎంతగానో తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి, జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎన్ భరత లక్ష్మి హాజరయ్యారు. అలాగే ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ చందర్, సీనియర్ న్యాయవాదులు చైతన్య, సూర సురేష్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక న్యాయవాదులు విశేషంగా పాల్గొన్నారు.

## మహేష్ హత్య కేసులో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు నగర సిపి ఎన్.శ్వేత వెల్లడి



**వరంగల్, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్)** పాత కక్షలు, రాజకీయ విభేదాల నేపథ్యంలో అడపు మహేష్ అనే వ్యక్తిని పెట్రోల్ పోసి సజీవ దహనం చేసిన కేసులో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత వెల్లడించారు. వరంగల్ కమిషనరేట్ లో డిసిపి అంకిత్ తో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడారు.ఈ కేసులో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, మరో నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. నగరంలోని ఏనుమాముల ఎన్టీఆర్ నగర్‌కు చెందిన అడుపు మహేష్ (45) వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. బాలాజీ నగర్‌కు చెందిన పత్తి కుమారస్వామి అలియాస్ కుమార్ గతంలో హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తూ ప్రస్తుతం బెయిల్‌పై బయటకు వచ్చాడని తెలిపారు. మహేష్ తనపై తప్పుడు ప్రచారం చేస్తూ స్థానిక ప్రజా ప్రతినిధి వద్ద రాజకీయంగా తన ప్రాధాన్యతను దెబ్బతీస్తున్నాడనే అనుమానంతో కుమార్ కక్ష పెంచుకున్నట్లు సీపీ తెలిపారు. ఈ క్రమంలో మహేష్‌ను హత్య చేయాలని కుమార్ తన అనుచరులు గంధం నరేష్, జన్ను మధు, పిట్ల శ్రీనివాస్, లాసాని రామ్‌సాయి, టోని సంజయ్య, పోతారం శివకుమార్, సురేష్‌లతో కలిసి పథకం రచించాడని తెలిపారు. ఈ నెల 18వ తేదీ రాత్రి పరిమళ కాలనీ రోడ్ నంబర్–2 వద్ద మహేష్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారన్నారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేష్ మరుసటి రోజు రాత్రి మృతి చెందాడన్నారు. మృతుడి భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని అన్నారు. సి ఐ విశ్వేశ్వర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు వేగంగా వ

## ఖమ్మం జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా శెట్టి శ్రీనివాసరావు ఎన్ని

**ఖమ్మం, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన శెట్టి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అబ్బూరి ఉమామహేశ్వర రావు, షేక్ చాంద్ సాహెబ్, వైస్ ప్రెసిడెంట్లుగా ఇనపనూరి సుహాసిని, కొత్తపల్లి నాగార్జున, సోషల్ మీడియా కన్వీనర్ గుడిబోయిన అరవింద్ తో పాటు మరి కొంతమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీకి జిల్లా నలుమూలల నుంచి ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం తనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉప సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఉప సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి ఎదురవుతున్న పరిపాలనా, ఆర్థిక సమస్యలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఉప సర్పంచులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



ప్రభుత్వం స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసి, ఉప సర్పంచులకు తగిన అధికారాలు, గౌరవం కల్పించాలని ఆయన కోరారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఉప సర్పంచులతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు మెరుగైన సేవలందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా ఉపసర్పంచులందరికీ, ఫోరం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ఉప సర్పంచుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## ప్రతి నెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలి : ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం .డి యూసఫ్

**ఖమ్మం, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :**
రాష్ట్రంలో ఎక్కడ మీటింగ్ జరిగిన ప్రతినెలా ఒకటవ తేదీనే కార్మికులకు ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం ఒకటవ తేదీనే జీతాలు ఎందుకు చెల్లించడం లేదో సమాధానం చెప్పాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12వేల గ్రామపంచాయతీలో 54,000 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారందరికీ ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలన్నారు. 1986 సంవత్సరం నుండి ఇంత వరకు గ్రామపంచాయతీ వర్కర్స్ ను నియమించటానికి ఒక్క పర్మినెంట్ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదంటే ఈ కార్మికులపై ప్రభుత్వాలు ఎంత వివక్షత చూపుతున్నాయో అర్థం చేసుకోవాలన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలన్నారు. సహజ మరణానికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కార్మికులకు వెంటనే కల్పించాలన్నారు. రెండు మూడు దశాబ్దాలు పైగా పని చేసిన కార్మికులు 60 సంవత్సరాల నిండిన తర్వాత ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లవలసి వస్తుందని, సత్తువ మొత్తం వెట్టి చాకిరికే పోతుందని ఆయన వాపోయారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికులకు 10 లక్షల రూపాయల సింగిల్ టైం గ్రాడ్యుటీ కింద మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అర్హతను బట్టి కార్మికులకు పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నత కల్పించాలన్నారు. రాబోవు పిఆర్సి లో గ్రామ




పంచాయతీ కార్మికులను అనువర్తింపజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, కొత్తగూడెం నగరం మేయర్ మూడు గణేష్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. జి. క్లెమెంట్ , వెంకట రాజం జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు రావి శివరామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు రాష్ట్ర సమితి సభ్యులు సిహెచ్ సీతామహాలక్ష్మి , నిమ్మటూరి రామకృష్ణ, మల్లికార్జున్, గ్రామ పంచాయతీ ఉద్యోగ & కార్మిక సంఘం నాయకులు వాసిరెడ్డి మురళి, పిట్టల మల్లయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, రఘునా పాలెం మండల కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను సైతం లెక్కచేయక మాతృభూమి స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల బలిదానం అజరామరం : బొక్క బాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :**
పాకిస్తాన్ కుతంత్రాలను,కుట్రలను మంచు కొండల్లో తునాతునకలు చేసి..శత్రుమూకల పీచమణచి భారత త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఎగురవేసిన మన వీర సైనికుల త్యాగానికి శతకోటి ప్రణామాలు అని బిజెపి పార్టీ నాయకులు బొక్క బాల్రెడ్డి తెలిపారు.!.కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను సైతం లెక్కచేయక మాతృభూమి స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల బలిదానం అజరామరం.భారతదేశ సరిహద్దు భద్రతను,రక్షణ వ్యవస్థను సరికొత్త శిఖరాలకు చేర్చి,మన సైనికుల మనోధైర్యాన్ని కొండంతగా పెంచుతున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బలమైన,భయమెరుగని నవ భారతం ముందుకుసాగుతోందన్నారు.మాతృభూమి రక్షణే ఊపిరిగా పోరాడిన ప్రతి వీరుడికీ,వారికి అండగా నిలిచిన కన్నతల్లులకు హృదయపూర్వక సెల్యూట్ అయన తెలిపారు.



## పసిపాప ప్రాణాలకు పెద్దన్నగా నిలిచిన కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని)

**సంగారెడ్డి, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :**
'డబ్బు లేక చికిత్స ఆగకూడదు'... రూ.2 లక్షల ఆపరేషన్ ఖర్చు భరిస్తానని మానవత్వం చాటిన బిఆర్ఎస్ కౌన్సిలర్ నానిఆ చిన్నారికి ఇప్పుడే ఆరు సంవత్సరాలు ప్రపంచాన్ని అర్థం చేసుకునే వయసు కూడా రాకముందే జీవితం ఆమెను కఠిన పరీక్షకు గురిచేసింది. తీవ్ర కిడ్నీ వ్యాధితో ప్రతి రోజు ప్రాణాల కోసం పోరాడుతోంది. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతుబ్షపేట గ్రామానికి చెందిన ఈ చిన్నారి జీవితంలో వరుసగా విషాదాలు చోటుచేసుకున్నాయి.కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చిన్నారి తల్లి మృతి చెందింది. అంతకుముందే తండ్రిని కూడా కోల్పోయింది. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన ఆ పసిబిడ్డకు ఇప్పుడు నాయనమ్మే తల్లి, తండ్రి. వృద్ధాప్యంలోనూ మనవరాలి ప్రాణాలను కాపాడుకోవాలని ఆమె పడుతున్న తపన అందరినీ కంటతడి పెట్టిస్తోంది.చిన్నారికి వెంటనే శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ఇందుకు సుమారు రూ.2 లక్షలు అవసరమని చెప్పడంతో, ఆర్థికంగా అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న కుటుంబం ఏం చేయాలో తెలియక సహాయం కోసం ఎదురు చూసింది. పాప బాధను వివరిస్తూ సోషల్ మీడియాలో వచ్చిన కథనాలు ఎంతోమంది హృదయాలను కదిలించాయి.ఆ వార్త సంగారెడ్డి పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) దృష్టికి చేరింది. వెంటనే చిన్నారి కుటుంబాన్ని కలిసి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ పసిపాప బాధను చూసి చలించిపోయిన ఆయన, "డబ్బు లేక ఒక చిన్నారి చికిత్స ఆగిపోకూడదు. ఆపరేషన్‌కు



అయ్యే మొత్తం ఖర్చు నేనే భరిస్తాను" అని భరోసా ఇచ్చారు.ఆ మాటతో ఆ కుటుంబంలో మళ్లీ ఆశ చిగురించింది. ఎన్నో రోజులుగా కన్నీళ్లతో గడిపిన నాయనమ్మకు ధైర్యం వచ్చింది. చిన్నారి కుటుంబ సభ్యులు శ్రీకాంత్ (నాని)కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ మంత్రి హరీశ్ రావు, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు... ఈ మానవతా నిర్ణయాన్ని స్థానికులు, ప్రజాప్రతినిధులు, నెటిజన్లు హర్షిస్తున్నారు. "నిజమైన నాయకుడు ప్రజల కష్టాల్లోనే గుర్తింపును పొందుతాడు", "ట్రూ లీడర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని)", "పేదల కష్టాన్ని తన కష్టంగా భావించిన ప్రజానాయకుడు" అంటూ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.చిన్నారి జీవితంలో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చిన కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) చేసిన ఈ సహాయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీర జవాన్లకు ఘన నివాళి : శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్.

**రాజేంద్రనగర్, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :**



కార్గిల్ విజయ్ దివస్ (జూలై 26) సందర్భంగా దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమర వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ వారికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నామన్నారు.వారి అసమాన ధైర్యసాహసాలు,దేశభక్తి ప్రతి భారతీయుడికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం.మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన ప్రతి వీరుడికి శతశత నమస్సులు.బి.ఆర్.ఎస్ పార్టీ తరపునఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్,శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమర జవాన్ల సేవలను చిరస్మరణీయంగా కొనియాడారు.

## మిడ్జిల్ మండల అభివృద్ధిపై ఎంపీ డీకే అరుణతో బీజేపీ నాయకుల భేటీ



**మిడ్జిల్, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :** మిడ్జిల్ మండల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించేందుకు జిల్లా బీజేవైఎం మాజీ అధ్యక్షుడు పల్లె తిరుపతి, మండల బీజేపీ అధ్యక్షుడు నరేందర్ ఆదివారం ఎంపీ డీకే అరుణను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, తాగునీరు, రహదారులు, విద్య, వైద్య సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైన మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ భేటీలో మండల బీజేపీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కేశంపేటలో ఘనంగా టీఆర్ఎస్ జెండా పండుగ.. పార్టీ జెండా ఆవిష్కరణతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం



**కేశంపేట, జూలై 27 (జర్నలిస్ట్ ఫైల్) :** కేశంపేట మండల కేంద్రంలో టీఆర్ఎస్ జెండా పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీమల రమేష్ కురుమ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి జెండా పండుగ రాష్ట్ర అబ్జర్వర్ తాండ్ర శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు.అదేవిధంగా షాద్‌నగర్ జెండా పండుగ ఇన్‌చార్జి శ్యామ్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, అభిమానులు పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు. కేశంపేట మండలంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తూ భవిష్యత్తు కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో సాగి పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రంగన్న గౌడ్, ప్రవీణ్, ఆంగోతు రాజు, యువ నాయకుడు విజయ్ కుమార్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు

## 52 ప్రజా ఫిర్యాదులు స్వీకరణ.. గడువులోగా పరిష్కరించాలి




○ జీఎంసీ అదనపు కమిషనర్

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజల నుంచి అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఐ. కిషోర్ అధికారులను ఆదేశించారు. నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఆయన 52 అర్జీలను స్వీకరించారు. పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని పేర్కొంటూ వాటిని ప్రాధాన్యంగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే దరఖాస్తుదారులకు కారణాలు తెలియజేస్తూ ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని, గడువులోగా పరిష్కరించని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందిన అర్జీల్లో పట్టణ ప్రణాళిక విభాగానికి 13, ఇంజినీరింగ్‌కు 18, రెవెన్యూకు 12, ప్రజారోగ్యానికి 5, యూపీఏ సెల్‌కు 2, పరిపాలన, అకౌంట్స్ విభాగాలకు చెరో ఒకటి ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సి. హెచ్. శ్రీనివాస్, సీఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

## ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం'



○ 45 రోజుల పాటు ఇంటింటికీ కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి - సంక్షేమ ప్రచారం

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ ఆదేశాల మేరకు 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' పేరుతో నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం మంగళగిరి పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ టిడ్కో గృహ సముదాయం నుంచి ఘనంగా ప్రారంభమైంది.

ఈ కార్యక్రమాన్ని గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య,రాష్ట్రస్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సహాయాలు, మిత్రపక్షాల సహకారంతో రాష్ట్రానికి లభిస్తున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికీ చేరవేయడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధ్యత అని తెలిపారు.

రాబోయే 45 రోజుల పాటు మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అబ్దుల్ కరీమ్,నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు బుదాటి శ్రీనివాసరావు,పట్టణ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఇండ్ల రజని, పట్టణ అంగన్వాడీ సెల్ ఉపాధ్యక్షురాలు చెన్నపట్నం సత్య,పంది రామకృష్ణ, గంజి శివసుధ,ఉప్పు మహేష్, కొల్లి శ్రీనివాసరావు,జంజనం సాంబశివరావు,పందిరి శ్రీకన్య, దివి జయ,విజయశాంతి తదితరులు పాల్గొన్నారు..

## నేడు డయల్ యువర్ మైదుకూరు ఎమ్మెల్యే



**మైదుకూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజల సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఈ మంగళవారం (జులై 28వ తేదీ) సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో ఈ కార్యక్రమం జరగనుంది. నియోజకవర్గ ప్రజలు 95333 33340 నంబర్కు కాల్ చేసి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చు. నిర్దేశించిన తేదీ, సమయంలోనే కాల్స్ చేయగలరు అని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి తెలిపారు.

## ప్రజలకు సౌకర్యవంతమైన పాలనే లక్ష్యం : ఎమ్మెల్యే నసీర్

○ మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు

○ రూ. 2.20 కోట్లతో రోడ్లు డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):**గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలోనూ అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామని, ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు నగరంలోని ఆరో డివిజన్లోని నిశ్శంకర్ రావు వీధిలో రూ. 22 లక్షలు, కొత్తపేట సాయినగర్లో రూ. 2 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తొలుత స్థానిక నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అర్థం చెబుతున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో 350 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించామని చెప్పారు. 100 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రెయిన్లు, వాటర్ పైపులైన్లు నిర్మించామని అన్నారు. గతంలో కనీసం నడవడానికి కూడా వీలులేని రోడ్లకు మహర్దశ తీసుకొస్తున్నామని తెలిపారు. కేవలం రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణమే కాకుండా గుంటూరు నగరంలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. దీంతోపాటు విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సుమారు15 కోట్ల రూపాయల విలువైన నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాధాన్యత క్రమంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ప్రతి ఫిర్యాదుకు న్యాయం.. పారదర్శక పోలీసింగ్‌కు పెద్దపీట

○ గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

○ పీజీఆర్ఎస్‌లో 194 ఫిర్యాదులు స్వీకరణ..

○ చట్టబద్ధంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలు



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజలకు చేరువైన, పారదర్శక పోలీసింగ్ లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజా సమస్యలకు వేగవంతంగా పరిష్కారం అందిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన స్వయంగా 194 ఫిర్యాదులను స్వీకరించి, ఒక్కో దరఖాస్తును పరిశీలించారు.

ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదులను వెంటనే ఆన్‌లైన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కారమైన తర్వాత తప్పనిసరిగా ఫిర్యాదుదారునికి సమాచారం అందించి, వారి సంతృప్తిని నిర్ధారించిన అనంతరమే పిటిషన్‌ను ముగించాలని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి పోలీస్ అధికారి సేవాభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఫిర్యాదుల నమోదు, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియల్లో పోలీస్ సిబ్బంది అవసరమైన సహకారం అందించారు. అలాగే అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని అభినందించిన ఎస్పీ, దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, వృద్ధులు, నిరుపేదలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉందని ట్రస్ట్ ప్రతినిధులను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి. రమణమూర్తి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు, ఈస్ట్ డీఎస్పీ టి. సీతారాం, పీజీఆర్ఎస్ సీఐ బిలాలుద్దీన్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్




**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):**విశాఖపట్నంలో ఈ నెల 26న నిర్వహించిన 20వ ఏపీ స్టేట్ కెన్యూ ర్యూ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో ప్రతిభ కనబరిచిన బ్రహ్మంగారిమఠం ప్రాంతానికి చెందిన క్రీడాకారులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యపు సురేష్ బాబు, గొడ్లవీటి సుబ్రహ్మణ్యం, మలినేని రామయ్య మరియు విలేఖరి చేతుల మీదుగా విజేతలకు మెడల్స్, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. పోటీల్లో అండర్-14 విభాగంలో వై. లిఖిత్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించి ప్రథమ స్థానం, అండర్-12 విభాగంలో నూతి వీర యశ్వంత్ సిల్వర్ మెడల్, అండర్-9 విభాగంలో జి. ద్రాక్షాయని బ్రాంజ్ మెడల్ సాధించి తృతీయ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రెన్సీ బ్లాక్ బెల్ట్ ఫోర్త్ డాన్ లైసెన్స్ కోచ్ జీవీ ఎస్ శర్వాణి ఇన్స్టిట్యూట్ లో యువతలో క్రీడాస్ఫూర్తి క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు పెంచల్ రెడ్డి ఇటుకల ప్రసాద్ గౌడ్ పరిపూర్ణ చారి బోలా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో ఆయుధ లైసెన్సు.. వ్యక్తి అరెస్ట్

○ మూడు తుపాకులు, 100 రౌండ్లకు పైగా మందుగుండు సామగ్రి స్వాధీనం..

○ నెట్‌వర్క్‌పై దర్యాప్తు



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):**నకిలీ ధ్రువపత్రాలతో అధికారులను మోసం చేసి ఆయుధ లైసెన్సులు పొందిన వ్యక్తిని నగరంపాలెం పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు, వెస్ట్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ మునిపల్లి రాజేష్, ఎస్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడి వద్ద నుంచి ఒక .22 రైఫిల్, ఒక 12 బోర్ షాట్‌గన్, ఒక .380 పిస్టల్‌తో పాటు 100 రౌండ్లకు పైగా లైవ్ మందుగుండు సామగ్రి, వోక్స్‌వ్యాగన్ కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై క్రైమ్ నంబర్ 283/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 318(4), 336(3), ఆయుధాల చట్టం-1959లోని సెక్షన్ 25(1)(a) కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

నకిలీ పత్రాలతో ప్రభుత్వ అధికారులను మోసగించడం, అక్రమంగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి కలిగి ఉండడం సమాజ భద్రతకు ముప్పుగా మారుతుందని పోలీసులు హెచ్చరించారు. ఆయుధాల చట్టాన్ని ఉల్లంఘించిన వారికి చట్టప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయని, ఫోర్జరీ కేసుల్లో దోషులుగా తేలితే జైలు శిక్షతో పాటు జరిమానాలు, ఉద్యోగ అనర్హత వంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని స్పష్టం చేశారు. ఈ కేసులో నకిలీ ధ్రువపత్రాల తయారీకి పాల్పడిన నెట్‌వర్క్, ఆయుధాల విక్రయంలో భాగస్వాములైన డీలర్లు, ఇతర సహచరుల పాత్రపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్నవారు లేదా నకిలీ పత్రాలతో లైసెన్సులు పొందిన వారి గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని గుంటూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## రూ.3.5 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):**గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 21వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం శ్రీకారం చుట్టారు. కోదండరామయ్య నగర్, కేవీపీ కాలనీ, శశాంక్ గోయల్ కాలనీ, గడ్డిమల్లు జీరో లైన్ తదితర ప్రాంతాల్లో రూ. 3.5 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, వెట్‌మిక్స్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు బ్లాక్‌లిస్ట్‌లోకి వెళ్లడం వల్ల టెండర్లు పూర్తయినా పనులు నిలిచిపోయాయని, రీ-టెండర్ల ద్వారా కొత్త కాంట్రాక్టర్లతో వాటిని పునఃప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే 21వ డివిజన్‌లో రూ. 7 కోట్లకు పైగా అభివృద్ధి పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం ప్రారంభించిన పనులతో కలిపి మొత్తం రూ. 10 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు.

రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ప్రతి కాలనాకు అందించడం ప్రభుత్వ లక్ష్యమని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఖాళీ స్థలాల వల్ల ఏర్పడుతున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, జీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖాళీ స్థలాల క్లియరెన్స్ డ్రైవ్‌ను త్వరలో 21వ డివిజన్‌లో కూడా అమలు చేస్తామని తెలిపారు. వీఐపీ రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాల వల్ల దెబ్బతింటున్న గట్టర్ల సమస్యపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గతంలో ఖాళీ స్థలాల కారణంగా గంజాయి వంటి సామాజిక సమస్యలు అధికంగా ఉండేవని, ప్రస్తుతం ప్రత్యేక డ్రైవ్‌లు, బీట్ కానిస్టేబుళ్లు, పెట్రోలింగ్‌తో పరిస్థితి మెరుగుపడిందన్నారు. మహిళా గ్రీవెన్స్ కార్యక్రమంలో గడ్డిమల్లు ప్రాంత మహిళలు రోడ్లు, డ్రైనేజీ సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో రెండు వారాల్లోనే పనులకు శ్రీకారం చుట్టామని, వచ్చే రెండు నెలల్లో పనులు పూర్తి చేసి 21వ డివిజన్‌ను సమస్యల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## భారతరత్న అబ్దుల్ కలాంకు టీడీపీ ఘన నివాళులు



○ మంగళగిరి టీడీపీ కార్యాలయంలో కలాంకు నివాళులర్పించిన నాయకులు

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.

మైనారిటీ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం మాట్లాడుతూ, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి విశిష్ట సేవలు అందించారని అన్నారు. భారత రాష్ట్రపతిగా కలాంను ఎంపిక చేయడంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని, ఆయన దూరదృష్టి, సమన్వయంతోనే కలాం దేశ అత్యున్నత పదవిని అలంకరించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. యువత పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్న కలాం సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఎండీ ఇబ్రహీం అన్నారు. కలాం ఆశయాలను ఆచరిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నజీర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నుంచి గుంటూరులో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు నగరంలో ఆగస్టు 15 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయనున్నట్లు నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలుకు టాస్క్‌ఫోర్స్ కమిటీతో పాటు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలో ప్లాస్టిక్ తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని, గోడౌన్లు, హోల్‌సేల్ మార్కెట్లు, దుకాణాలు, వీధి వ్యాపారుల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ లభిస్తే సరుకును జప్తు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, వ్యాపారుల్లో అవగాహన పెంచేందుకు మంగళవారం అన్ని వార్డుల్లో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలతో, బుధవారం రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయాలపై ప్రచారం చేపడతామని కమిషనర్ వెల్లడించారు.

## గడువు లోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ

○ ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ ఆదేశం



**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):**జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో యూరియా విక్రయాలు, సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా కొరత, అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు అన్నీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.

జిల్లాలో ఎంపిక చేసిన 10 చెరువులను మోడల్ చెరువులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు గట్టుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, మొక్కలు నాటడం, ప్లే, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పనులన్నింటినీ ఆగస్టు 15వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

గ్రీన్ గుంటూరు క్యాంపెన్ లో భాగంగా ఆగస్టు 15 లోగా 1.2 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి మొక్క కు జియో ట్యాగ్ వేయాలని, వాటిని సంరక్షించే బాధ్యత సంబంధిత మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోల దేనని తెలిపారు.

అలాగే పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యతపై అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బియ్యం నాణ్యతలో ఏ మాత్రం లోపం ఉన్నా వెంటనే సంబంధిత తహసీల్దార్లకు సమాచారం అందించి, నాణ్యత ప్రమాణాల మేరకు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎల్ నినో ప్రభావం తో వర్షపాతం అతి తక్కువగా నమోదవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పంటల బీమా పథకంలో రైతులందరూ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతులకు సిసిఆర్ కార్డులు పంపిణీ కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు.

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, డిఆర్ఓ ఖాజావలి, ఆర్డీఓ శ్రీనివాసరావు, డిపిఓ సాయికుమార్, డ్వామా, డి ఆర్ డి ఎ పిడిలు శంకర్, విజయలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## పునాదిపాడులో బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్




**పునాదిపాడు(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కంకిపాడు మండలం పునాదిపాడులో పోలవరపు మాధవరావు, ఇతర కుటుంబ సభ్యుల విరాళం రూ. 1.20 కోట్లు వెచ్చించి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు సిబ్బంది, దాత కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల లేబరేటరీలను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించారు. బాగా చదువుకోవాలని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం దాత కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులను కలిసి అభినందించారు. దాసరి ఆళ్వార స్వామి రచించిన భారతదేశ ప్రధానమంత్రులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, ఇతర ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, కలెక్టర్ డీకే బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన వేతనాలు ఇవ్వాలి : ఏఐటీయూసీ




**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):** ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో సమాన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. ఏపీఎస్ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్, ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో నిర్వహించిన "చలో విజయవాడ" ధర్నా, బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి సుమారు 8 వేల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆర్టీసీలో సేవలందిస్తున్నప్పటికీ, కాంట్రాక్టర్ల ద్వారా వేతనాల చెల్లింపుల్లో పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ హక్కులు సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, అద్దె బస్సు, ఆన్‌కాల్ డ్రైవర్ల సమస్యల పరిష్కారం సహా 16 డిమాండ్లను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. గంగాంజనేయులు కోరారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు ముందు హనుమాన్‌పేట దాసరి భవన్ నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో గుంటూరు జిల్లా ముందంజలో ఉండాలి



- **అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ**

**గుంటూరు, (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారంలో గుంటూరు జిల్లా ముందంజలో ఉండాలని జిల్లా కలెక్టర్ సి. యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు. అర్జీల పరిష్కార తీరుపై జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో అధికారులను ఆశ్రయిస్తున్నారని, వారి అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని సూచించారు.

ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, పరిష్కారం సాధ్యంకాని అంశాలపై స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో జిల్లాల వారీగా జరుగుతున్న పనితీరును అధికారులు నిరంతరం పరిశీలించుకోవాలని, గుంటూరు జిల్లా పనితీరు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను శాఖల వారీగా సమీక్షించి, వాటి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుల సౌకర్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచినీటి వసతి, మండే ఎండల నుండి ఉపశమనంగా మజ్జిగ అందజేయడం, భోజన సౌకర్యం, వైద్య శిబిరం, తదితర ఏర్పాట్లు పట్ల అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో జెడ్పి సి ఈ ఓ జ్యోతి బసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి, డి పి ఓ సాయి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్ టి ఓ శ్రీహరి రావు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం ద్వారా ప్రజల వద్దకు ప్రభుత్వం : ఎమ్మెల్సీ ఆలపాటి

- **సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యలపై ఆరా**

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా ప్రజలకు చేరవేసేందుకే తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. సంగం జాగర్లమూడి గ్రామంలోని కొత్తపేట, కొత్తకాలనీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు.

ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల వివరాలను తెలుసుకోవడంతో పాటు, అర్హులై కూడా ప్రయోజనాలు పొందని వారి సమస్యలను నమోదు చేసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని ఆలపాటి తెలిపారు. ప్రజల నుంచి ప్రభుత్వంపై అభిప్రాయాలు, సూచనలు స్వీకరిస్తూనే స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ పనితీరుపై అవగాహన కల్పించడం ఈ





కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం, విద్యుత్, పెన్షన్లు, రేషన్ వంటి సమస్యలను కూడా క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం-2, ఉచిత ఇసుక విధానం, ఆడబిడ్డ నిధి, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పురోగతిపై ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు.

సూపర్ సిక్స్ హామీల అమలుతో మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీరమాచినేని వెంకటేశ్వరరావు, కొత్త రమేష్‌బాబు, వడ్రానం వెంకటేశ్వరరావు, మాతంగి భాస్కర్‌రావు, పాలడుగు శ్రీనివాసరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం : ఎమ్మెల్సీ ఆలపాటి**

**4, 5, 6 వార్డుల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్సీ ఆలపాటి**

కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు చేపట్టిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని తెనాలి పట్టణంలోని 4, 5, 6 వార్డుల్లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సోమవారం ప్రారంభించారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు పలు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని ఆరోపించిన ఆయన, ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, సూచనలు తెలుసుకుంటున్నామని చెప్పారు.

విద్యార్థులకు విద్యా సహాయం, అర్హులైన లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు, మహిళలు, రైతులు, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ఫలాలను ప్రతి కుటుంబానికి వివరించి ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఈ-ఆటోలతో మెరుగైన పారిశుధ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ

- **తూర్పుగోదావరి జిల్లాలో ఘన వ్యర్థాలసేకరణకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా 44 ఈ-ఆటోల కేటాయింపు**
- **ఈ-ఆటోలను పంచాయితీలకు పంపిణీ చేసి జెండా ఊపి ప్రాంభించిన మంత్రి దుర్గేష్**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తూర్పు గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంటింటి నుండి చెత్త సేకరణ ప్రక్రియలను పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా 44 విద్యుత్ తో నడిచే ఈ- ఆటోలను మంజూరు చేసింది. ఒక్కొక్కటి 3,18,400 రూపాయలు చొప్పున 1,40,09,600 రూపాయల విలువైన 44 ఇ-ఆటోలు తూర్పు గోదావరి జిల్లాకు మంజూరు అయ్యాయి.

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ లతో కలిసి జిల్లాలోని 11 మండలాల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలను పంపిణీ చేసి జెండా ఊపి వాటిని ప్రాంభించారు. అనంతరం మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు ఈ- ఆటోలను స్వయంగా నడిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ .. రాష్ట్రంలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం అన్ని గ్రామాలు, పట్టణాల్లో చురుగ్గా సాగుతోందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. 2047 నాటికి కేంద్ర ప్రభుత్వ 'వికసిత్ భారత్' స్ఫూర్తితో స్వర్ణాంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే తూర్పుగోదావరి జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు 1,40,09,600 రూపాయల వ్యయంతో 44 ఈ-ఆటోలను పంపిణీ చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. వీటిని నియోజకవర్గాల వారీగా రాజమహేంద్రవరం రూరల్ కు 12, రాజానగరం కు 7, మండపేట కు 4, కొవ్వూరుకు 9, నిడదవోలు కు 8, గోపాలపురం కు 4 కేటాయించడం జరిగిందన్నారు.

కాలుష్య నివారణతో పాటు ఆటోలు నడిపే కార్మికులకు లాభదాయకంగా ఉండేలా పెట్రోల్, డీజిల్ వాహనాలకు బదులుగా ఈ-ఆటోలను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు. ఇంటింటి చెత్త సేకరణలో తడి, పొడి మరియు హానికరమైన చెత్తను వేరుచేయడానికి వీలుగా ఈ ఆటోల్లో ఆరు ప్రత్యేక డబ్బాలను సైతం ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన వాహనాలు సరైన నిర్వహణ లేక మూలనపడిన పరిస్థితి తిరిగి తలెత్తకుండా ప్రస్తుత ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. ఈ-ఆటోల నిర్వహణలో ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే తక్షణం పరిష్కరించేందుకు కుప్పం నియోజకవర్గంలో 10 మంది టెక్నోక్రాట్లతో కూడిన ప్రత్యేక బృందాన్ని అందుబాటులో ఉంచారని, అవసరమైతే విజయవాడకు చెందిన సాంకేతిక నిపుణుల సేవలను కూడా వినియోగించుకుంటామని వెల్లడించారు. దీనికి తోడు జల వనరుల కాలుష్యాన్ని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మురుగునీటి శుద్ధి కర్మాగారాలను (ఫ్స్టాం) పెద్ద ఎత్తున ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజల పూర్తిస్థాయి భాగస్వామ్యంతోనే ఈ స్వచ్ఛతా కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రజలందరూ అవగాహన పెంచుకుని సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్, డిపిఓ వి. శాంతామణి, ఆయా పంచాయితీల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2 ఏళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికీ : ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు

**భట్టిప్రోలు (జర్నలిస్ట్ ఫైల్ ):** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన "2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు సోమవారం భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల సమస్యలు, సూచనలను స్వయంగా తెలుసుకుని వీఎంభా ాజూజూలో నమోదు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్రభుత్వం తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం-2, ఎన్టీఆర్ భరోసా, మత్స్యకార భరోసా, సూపర్ సిక్స్ తదితర పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించిందన్నారు. ఇదే తరహాలో వేమూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జూలై 27 నుంచి ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి ప్రతి కుటుంబాన్ని సందర్శించాలని కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్-యూనిట్-బూత్ (జఖదీ) ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఐలవరం గ్రామంలో 6,992 మంది జనాభా, 1,893 కుటుంబాలు ఉన్నాయని, సంక్షేమ పథకాల అమలుతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.



గ్రామంలో తల్లికి వందనం పథకం కింద 446 మందికి రూ. 57.98 లక్షలు, అన్నదాత సుఖీభవ ద్వారా 1,066 మంది రైతులకు రూ. 1.449 కోట్లు, ఎన్టీఆర్ భరోసా కింద 1,069 మందికి రూ. 45.56 లక్షలు, డ్వాక్రా మహిళా సంఘాలకు రూ. 2.70 కోట్ల రుణాలు, పీఎం కిసాన్ ద్వారా 450 మంది రైతులకు రూ. 27 లక్షలు, గృహ నిర్మాణ పథకం కింద 25 ఇళ్లకు రూ. 45 లక్షలు, 85 మంది విద్యార్థులకు రూ. 17 లక్షల స్కాలర్‌షిప్‌లు అందినట్లు వివరించారు.

గ్రామాభివృద్ధిలో భాగంగా మొత్తం 46 అభివృద్ధి పనులు మంజూరుకాగా, వాటిలో 38 పనులు పూర్తయ్యాయని, మరో 8 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ పనుల కోసం రూ. 508.30 లక్షలు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. అలాగే రూ. 40 లక్షలతో నిర్మించిన జీఎస్‌బీ రోడ్డు, రూ. 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రజలకు అంకితం చేస్తూ ప్రారంభించారు.

గ్రామంలో ప్రస్తుతం 6.6 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 1,500 మీటర్ల డ్రైనేజీ, 915 తాగునీటి కనెక్షన్లు, 700 వీధి దీపాలు, నాలుగు పాఠశాలలు, ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాలు, రెండు గ్రామ సచివాలయాలు, రెండు రైతు సేవా కేంద్రాలు, గ్రంథాలయం, కమ్యూనిటీ హాల్ వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, స్వర్ణాంధ్ర--విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. భారీ పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పన, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, అమరావతి రాజధాని నిర్మాణం, రోడ్ల అభివృద్ధి వంటి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఐలవరానికి మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, సీయూబీ ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు తల్లికి వందనం వర్తింపుపై హర్షం

- **నల్లపల్లి విజయ్ భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్**



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి సిబ్బందికి లితల్లికి వందనంలి పథకాన్ని అమలు చేయడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బందికి లితల్లికి వందనంలి పథకాన్ని అమలు చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి గారికి వినతి పత్రం ఇచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు. మంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు లితల్లికి వందనంలి పథకాన్ని అంగన్వాడీలకు వర్తింప చేయడం పై నల్లపల్లి విజయ్ భాస్కర్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంకా కొంతమంది అంగన్వాడీ సిబ్బంది కి లిసాంకేతిక కారణాలు, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో ప్రభుత్వ ఉద్యోగి అని ఉండడంలి వల్ల తల్లికి వందనం వర్తింపు జరగలేదని అన్నారు. అదే విధంగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా తల్లికి వందనం పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మైనారిటీల అభివృద్ధే బీజేపీ లక్ష్యం : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

- **మతం వ్యక్తిగతం.. దేశం ఒక్కటే -- చట్టం ఒక్కటే**
- **మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):** మతం పూర్తిగా వ్యక్తిగత అంశమని, ఎవరు ఏ దేవుడిని ఆరాధించాలనేది వారి స్వేచ్ఛ అని, భారతీయ జనతా పార్టీ ప్రతి పౌరుడి మత స్వేచ్ఛను గౌరవిస్తుందని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం లో జరిగిన బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా అధ్యక్షత వహించారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియాఖనం, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, షేక్ బాజీ,హూస్సేన్, మహబూబ్,పైడి వేణు గోపాల్,






విజయమ్మ వేదిక ను అలంకరించారు. ఈసందర్భంగా ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ ప్రసంగిస్తూ దేశంలో అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలంటే ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫాం సివిల్ కోడ్) అవసరమని ఆయన పేర్కొన్నారు. ఒకే దేశంలో ఒకే చట్టం అమలైతే వివక్ష, విభజనకు తావుండదని చెప్పారు. ఇండోనేషియా వంటి ముస్లిం దేశాల్లో కూడా ఉమ్మడి పౌర స్మృతి అమల్లో ఉందని గుర్తుచేశారు.

హిందుత్వం అనేది కేవలం ఒక మతం కాదని, అది భారతీయ సంస్కృతి, జీవన విధానం అని మాధవ్ స్పష్టం చేశారు. భారతీయ సంప్రదాయాలు ప్రపంచానికి సహనం, సమానత్వం, విశ్వమానవతా భావాన్ని అందించాయని పేర్కొన్నారు. వేదాల స్ఫూర్తి అయిన "ప్రపంచం నలుమూలల నుంచి మంచి ఆలోచనలు రావాలి" అనే భావనతో వివక్షలేని సమాజ నిర్మాణమే బీజేపీ లక్ష్యమని చెప్పారు.

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చిన ఆయన, ముస్లిం సమాజం నుంచి మరింత మంది ఐఏఎస్, ఐపీఎస్, సాయుధ దళాలు వంటి కీలక రంగాల్లోకి రావాలని ఆకాంక్షించారు. దేశాభివృద్ధిలో ముస్లిం యువత మరింత భాగస్వాములు కావాలని సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మత, కుల భేదం లేకుండా ప్రతి అర్హుడికి చేరుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పేద ముస్లిం కుటుంబాలు కూడా కేంద్ర పథకాల ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు. పస్మాండా ముస్లింల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు, మత ఘర్షణలు సృష్టించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించిన మాధవ్, సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

భారతదేశం అన్ని మతాలకు సమాన గౌరవం ఇచ్చే దేశమని, శాంతి, సామరస్యం, అభివృద్ధి దిశగా అందరూ కలిసి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వార్తను మరింత ఈనాడు ఫ్రంట్ పేజ్ స్టైల్‌లో, బోల్డ్ సబ్‌హెడింగ్‌లు మరియు కోట్ బాక్స్‌తో కూడా రూపొందించగలను.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467